

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





**Voice of the leader**

కుప్పంలో మహిళలు తమను చంపడానికి వచ్చారని సెక్షన్ 307 కింద కేసులు పెట్టిన ఆ పోలీసులు డిపార్ట్‌మెంట్‌లో ఉంటే ఎంత? పోతే ఎంత? సమాజం వారి దిగజారుడుతనాన్ని అసహ్యించుకుంటోంది.



వాతావరణం

33° ⌄24°–32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

ఆది 33° | సోమ 31° | మంగళ 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# దటీజ్ చంద్రబాబు!

## కుప్పంలో అధికారపార్టీకి శృంగభంగం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన విజయవంతంగా ముగిసింది. కుప్పం నియోజకవర్గంలో 3 రోజుల చంద్రబాబు పర్యటన సందర్భంగా అధికారయంత్రాంగం, పోలీసులు వ్యవహరించిన తీరు ఎన్నో మౌలిక ప్రశ్నలను లేవనెత్తింది. ఒక ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలో పర్యటించేందుకు అనుమతులు తీసుకోవాలా? అన్న మీమాంస తలెత్తుతోంది. చంద్రబాబు కుప్పం నుంచి 7 సార్లుగా విజయం సాధిస్తున్న తిరుగులేని ప్రజానాయకుడు. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న కొద్దిమంది నాయకులలో ఒకరు. ఒకటిన్నర దశాబ్దం పాటు, సిఎంగా, అంతేకాలం ప్రతిపక్షనేతగా తిరుగులేని రికార్డు ఆయన స్వంతం. ఒకానొక దశలో జాతీయ రాజకీయాలను సైతం తనచుట్టూ పరిభ్రమింప చేసుకున్న చంద్రబాబు వంటి నేతను నడి వీధిలో నిలబెట్టి పైశాచిక ఆనందం పొందటం సైకో మనస్తత్వానికి నిదర్శనం కాదా? పరిస్థితులు ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యం మనగలుగుతుందా? దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముంది. ఈ విధమైన ప్రతీకార రాజకీయాలు ఒక ఆనవాయితీగా మారితే ప్రజాస్వామ్యం నడిరోడ్డులో నవ్వులు పాలవుతుంది. చంద్రబాబు తన పర్యటనల్లో వాడే చైతన్యరథంకు లైసెన్స్ వుంది. ఆ వాహనాన్ని పోలీసులు తమ ఆధీనంలో ఉంచుకోవటం పట్ల చంద్రబాబు ఆగ్రహోదగ్రులయ్యారు. తన వాహనం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తూ నడిరోడ్డుపై బైఠాయించారు. తన నియోజకవర్గంలో ప్రజలను కలువనీయకుండా చేసే కుట్రతోనే ఆయనపై అడుగడుగునా ఆంక్షలు విధించినట్లు స్పష్టం అవుతోంది. అయితే అర్థంలేని ఆంక్షల వెనుక దాగినకుట్రను అర్థం చేసుకున్న కుప్పం ప్రజానీకం తిరగబడింది. కట్టలు తెగిన జల ప్రవాహంలా తమ నాయకుని వద్దకు వెళ్ళటం సంచలనం కల్గించింది. తీవ్ర అసహనానికి లోనయిన ప్రజలు, చంద్రబాబు ఒక్కరే రాష్ట్రాన్ని రక్షించ గలరనే నిర్ణయానికి వచ్చారనటానికి ఇదే బలమైన సంకేతం.

> “ అధికార పార్టీ తన అధికారాన్ని వినియోగించి చంద్రబాబును ప్రజల వద్దకు వెళ్లకుండా నిరోధించే ప్రయత్నం చేసింది. అది విఫలం అయింది. అయితే ప్రజలే తమ నాయకుడి వద్దకు వెళ్ళటం రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త పరిణామం.

LISTEN WATCH

**అభిప్రాయం**

రాష్ట్రం కోసమే నా పోరాటం అన్న చంద్రబాబు వ్యాఖ్యలతో ఏకీభవిస్తారా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 93% | 3% | 4% |

రేపటి ప్రశ్న : కుప్పంలో అధికార పార్టీకి శృంగభంగం అయిందని భావిస్తున్నారా?

**చైతన్య దీపిక**




రాజా వారికి మరో దెబ్బ!

## నాది ఉక్కు సంకల్పం : చంద్రబాబు

ప్రజలకోసం ఎంతవరకైనా వెళ్తా. ఈ సైకో పాలనను భూస్థాపితం చేస్తా. నాది ఉక్కు సంకల్పం అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెల్లడించారు. కుప్పం పర్యటనలో భాగంగా చంద్రబాబు శుక్రవారం గుడిపల్లి, సంగనపల్లిలలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. పులివెందుల రౌడీయిజానికి తాను భయపడేది లేదని స్పష్టం చేశారు. నేనేమైనా టెర్రరిస్ట్‌నా? అజ్ఞాత నక్సలైట్‌నా? ఎందుకు నన్ను అడ్డుకుంటున్నారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులకు ప్రజల్ని కొట్టే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. నాకు పోలీసుల మీద కోపం లేదు. వాళ్ళ పిల్లలకోసం కూడా నేనే పోరాడుతున్నా. నాకు 5 కోట్ల ప్రజలమీద ప్రేమ అని చంద్రబాబు వివరించారు. బానిసలుగా మారిన పోలీసులను చూస్తుంటే జాలేస్తుందన్నారు.

**కొత్త సొబగులతో చైతన్యరథం**

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబో తోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE


ఉత్తరాంధ్ర పేజీ 2



పలాసలో జీవో నెం 1 ప్రతుల దగ్ధం

ప్రజావాణి పేజీ 9



ఆంధ్రాను రావణ కాష్టం చేస్తున్న సిఎం: జవహర్

చైతన్యరథం పేజీ 14



గీతం వర్సిటీపై కొనసాగుతున్న వేధింపులు

ప్రత్యేకం పేజీలు 15,16



పరిలేరు నీకెవ్వరూ!

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగమే అమలు కావాలి. రాజారెడ్డి రాజ్యాంగం అవసరం లేదు. చంద్రబాబు సభలకు వస్తున్న ఆదరణ, లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకే ఈ జీఓ.

– బెందాళం అశోక్, ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం

న్యాయం ఎక్కడ?

స్పందించండి

## రామతీర్థం కూడలిలో టిడిపి నాయకుల నిరసన

రోడ్ షోలు, బహిరంగ సభలను నిర్వహించకుండా వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ ఉపసంహరించుకోవాలని టిడిపి శ్రేణులు నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి రామతీర్థం కూడలిలో నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం పోలీసులు టిడిపి నేతలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారిలో మహంతి చిన్నంనాయుడు ఉన్నారు.

మహాత్మా

## ప్రభుత్వ చర్యను నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతి

రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛను కాపాడాలని టిడిపి నాయకులు లెంక సత్యనారాయణ, మిత్రరెడ్డి వెంకటరమణ కోరారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కుప్పం పర్యటనను ప్రభుత్వం అడ్డుకోవడానికి నిరసనగా జాతీయ రహదారి పక్కన గల మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గొంతునొక్కుడు

## వైసిపి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నిరసన

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనను అడ్డుకున్న ప్రభుత్వానికి బుద్ధి రావాలి అంటూ టిడిపి నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపారు. దీన్లో భాగంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో సాలూరు తహసీల్దార్ కార్యాలయ జంక్షన్ వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులతో కలిసి నిరసన ప్రదర్శన చేపట్టారు.



# వైసిపి ప్రభుత్వ కుట్రలు ప్రజాశక్తిని ఆపలేవు

-ప్రజాస్పందన చూసి తట్టుకోలేకపోతున్న జగన్

-మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

ప్రభుత్వ కుట్రలు ప్రజాశక్తిని ఆపలేవని, ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా అని శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మండిపడ్డారు. ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన జీవో నెంబర్-1కి వ్యతిరేకంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ రాంప్రసాద్‌తో కలసి శృంగవరపుకోటలో స్థానిక దేవి జంక్షన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జీవో నెంబర్-1 పత్రాల నకళ్లను అంబేద్కర్ విగ్రహం వద్ద ఉంచారు. అనంతరం ఆమె దేవి జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీగా వెళ్లి కాంప్లెక్స్ కూడలి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జీవో నెంబర్-1 కాపీను గాంధీ విగ్రహం వద్ద పెట్టారు. అనంతరం ఆమె జీవో నెంబర్ ఒకటి ఉత్తర్వులకు వ్యతిరేకంగా నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని, నల్ల బ్యాడ్జీలతో శాంతియుతంగా నిరసన చేపట్టారు. చంద్రబాబు సభలను అడ్డుకునేందుకు చీకటి జీవో కంటే ముందునుంచే జగన్ కుట్రలు చేస్తున్నాడని, ఆ కుట్రలు ప్రజాశక్తిని ఆపలేవన్నారు. టిడిపికి, చంద్రబాబుకు వస్తున్న ప్రజాస్పందనను చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు.

# సైకో ప్రభుత్వం పోయి, సైకిల్ ప్రభుత్వం రావాలి: శిరీష

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో తెలుగుదేశం నాయకులు ప్రభుత్వం తెచ్చిన జీవోకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలు విమర్శలు చేశారు. జీవోను వెంటనే రద్దు చేయాలని టిడిపి కార్యాలయం నుంచి కాశీబుగ్గ పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు తెలుగుదేశం టూవీలర్ ర్యాలీ నిర్వహించారు. పలాస నియోజకవర్గం తెలుగుదేశం ఇంచార్జ్ గౌతు శిరీష, ముఖ్య నాయకులు జీఓ కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సైకో ప్రభుత్వం పోవాలనీ, సైకిల్ ప్రభుత్వం రావాలనీ ఆశాభావం వ్యక్తం చేశారు.

జోస్యం

## వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుంది

అర్ధరాత్రి జీఓలతో ఇంకొకసారి ప్రభుత్వానికి మొట్టికాయలు తప్పవని గౌతు శిరీష పేర్కొన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు అవడం లేదని రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు.



LISTEN

వైసిపి ప్రభుత్వం జారీ చేసిన జీఓనెం.-1 ప్రతిపక్షాల గొంతు నొక్కేదిగా ఉందని, హక్కులు హరించేదిగా ఉందని నిరసన తెలుపుతూ పలాస నియోజకవర్గంలో జీఓ నకళ్లను దహనం చేస్తున్న గౌతు శిరీష తదితరులు



## టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు దారుణం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులను కుప్పం పర్యటనలో అడ్డుకోవడంపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు ఆదేశాలనుసారం తగరపువలస అంబేద్కర్ కూడలిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును కుప్పం పర్యటనలో అడ్డుకొని, కార్యకర్తలు నాయకుల పై లాఠీచార్జి చేసి అర్ధరాత్రి బ్రిటీష్ జీవోను తీసుకువచ్చి అక్రమ కేసులు బనాయించడం దారుణమన్నారు. చంద్రబాబు సొంత నియోజకవర్గమైన కుప్పం పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భీమిలి నియోజకవర్గం పరిధి తగరపువలస అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జీవో ప్రతులను కాల్చి నిరసన తెలియజేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఇది దారుణమని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని వారు పేర్కొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రశాంత వాతావరణం ఉన్న కాకినాడ స్మార్ట్ సిటీని రౌడీలు, గూండాల సిటీగా మార్చేశారు. ఇది తప్పు అని మాట్లాడితే దాడులు, కేసులు.వాక్ స్వాతంత్ర హక్కు లేకుండా పోయింది.
-వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే

# ఇది ప్రజాస్వామ్యమా, నియంత రాజ్యమా? జిఓ 1పై వినూత్న నిరసన

-జంగారెడ్డిగూడెంలో మండిపడ్డ నేతలు
-చేతులకు సంకెళ్లతో నిరసన

జంగారెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నేతలు నల్ల రిబ్బన్లతో చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటిష్ కాలంలో 1861 పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం జీవో నెంబర్ ఒకటిని తీసుకు వచ్చిందన్నారు. ప్రజల తరుపున పోరాడే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఏ విధమైన చర్యలు చేపడుతుందో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు.



LISTEN

జంగారెడ్డిగూడెంలో జిఓ1 రద్దు కోరుతో చేతికి సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న సాయిల సత్యనారాయణ, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, నంబూరు రామచంద్ర రాజు, బొబ్బర రాజ్‌పాల్ తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్య వ్యతిరేక జిఓ-1 రద్దు చేయాలి: అయితాబత్తుల

అమలాపురం గడియారం స్తంభం సెంటర్‌లో టిడిపి నేతలు నిరసన తెలిపారు. అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ముఖ్య అతిథిగా వైసీపీ ప్రభుత్వం జారీచేసిన ప్రజాస్వామ్య వ్యతిరేక జిఓ నెంబర్ 1 రద్దు చేయాలంటూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, నల్లా స్వామి, తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, మల్లుల పోలయ్య, పెచ్చెట్టి విజయలక్ష్మి, బత్తుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నిరసన

## చీకటి జీవోను రద్దు చేయాలి

వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోని రద్దు చేయాలని అంబెడ్కర్ సెంటర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ, ధర్నా నిర్వహించారు.ధర్నాలో అమరవరపు అశోక్, కట్టాం రాంబాబు, శాఖమూరి సంజీవులు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత

## టిడిపికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే జిఓ-1

నరసాపురం పట్టణం మెయిన్ రోడ్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మండల చైర్మన్ ఎంఎ షరీఫ్, నరసాపురం పార్టీ ఇంచార్జ్ పొత్తూరు రామరాజు మార్కెట్లో ఇదేం కర్మ రాష్ట్రానికి కరపత్రాలను పంచిపెట్టారు. తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలలో మంచి స్పందన ఏర్పడిందని, దుర్మార్గపు పాలన అంతమొందించాలని ప్రజల కోరుకుంటున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు సభలు విజయవంతం కావడం, పెరుగుతున్న ప్రజాభిమానం తట్టుకోలేక కుట్రపూరితంగా సభలను పోలీసులతో అడ్డుకుంటున్నారన్నారు.



LISTEN

నరసాపురం పట్టణంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఏ షరీఫ్, పొత్తూరు రామరాజు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆశయం

### అన్న క్యాంటీన్‌కు 100 రోజులు పూర్తి: ఆరిమిల్లి

తణుకు పట్టణంలో అన్న క్యాంటీన్ 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ పేదలకు అన్నదానం చేశారు. ఆరిమిల్లి మాట్లాడుతూ నిర్విరామంగా అన్న క్యాంటీన్ నేటికి 100 రోజులు పూర్తి చేసుకుందన్నారు. అన్నదానానికి సహకరించిన దాతలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలకు అన్నం పెట్టాలని స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయం నెరవేర్చనున్నట్లు తెలిపారు.

తేల్చి చెప్పారు

### నా ఊపిరి ఉన్నంత వరకు టిడిపిలోనే ఉంటా

నా ఊపిరి ఉన్నంత వరకూ తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని, చంద్రబాబు నాయుడుతోనే ప్రయాణం చేస్తానని రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. సీతారామపురంలో విలేకరులతో మాట్లాడుతూ, కొందరు రాజకీయ పార్టీ నాయకులు తాను వైసీపీలో చేరతున్నారన్న అసత్యప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు.వచ్చే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని తానేనన్నారు. అసత్య ప్రచారాలు నమ్మొద్దన్నారు.

నిరసన

### ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం మన ఖర్మ

అత్తిలి మండలం మంచిలి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ఒక కర్మ అని చెబుతున్నారన్నారు. ఎటువంటి అభివృద్ధికి గ్రామం నోచుకోలేదని అన్నారు. కొంత మంది వారి స్వప్రయోజనాల కోసం ఇళ్ల స్థలాల పేరుతో భూములను కొనుగోలు చేసి పేదలను నిట్ట నిలువునా ముంచారన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో అంబేడ్కర్ రాజ్యాంగమే అమలు కావాలి. రాజారెడ్డి రాజ్యాంగం ఎవరికీ అవసరం లేదు. ప్రతిపక్షాల గొంతు నొక్కే చీకటి జీవోలను సహించం.

- యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే



## సంక్షిప్తం

అడ్డుగా

### అక్రమ మైనింగ్‌ను అడ్డుకున్న టీడీపీ నాయకులు

అక్రమ మైనింగ్‌పై టీడీపీ నేతలు మండిపడ్డారు. చేబ్రోలు మండలం వీరనాయకునిపాలెం వద్ద గ్రావెల్ లారీలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆందోళన చేశారు. అంతేకాదు.. అక్రమంగా తరలిస్తున్న లారీలను ఆయన అడ్డుకుని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండతో అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నారని, అధికారులు కనీస చర్యలు తీసుకోవట్లేదన్నారు.

ఒక్కటిగా

### తిరువూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా తిరువూరులోని విస్సన్నపేట పట్టణం, బీసీ కాలనీలో టీడీపీ నాయకులు పర్యటించారు. టీడీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్, క్లస్టర్ ఇన్‌చార్జి నెక్కలపు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను వివరించారు.

కలిసికట్టుగా

### పెనుగంచిప్రోలులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల, శివాపురం గ్రామాల్లో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..' కార్యక్రమం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కోశాధికారి, జగ్గయ్య పేట ఇన్‌చార్జి శ్రీరాం తాతయ్య తదితరులు పాల్గొన్నారు. టీడీపీ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు చింతల సీతారామయ్య, ముచ్చింతాల నాయకులు పాల్గొన్నారు.

# తొలగించిన పింఛన్లను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం: గద్దె రామ్మోహన్

పర్యటన

టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించిన పింఛన్లను వడ్డీతో సహా ఇస్తామని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ఆరో డివిజన్‌లో శుక్రవారం ఆయన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీకి ఓట్లు వేసి విజయం చేకూరుస్తారని, తద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. బ్రిటీష్ కాలంలో, ఆ తరువాత కూడా ప్రజాప్రతినిధులు ప్రజలను ఎప్పుడైనా నేరుగా కలుసుకుని సమస్యలు చెప్పుకొనేవారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 1ను తీసుకొచ్చి సభలు, సమావేశాలు రోడ్లపై జరుపకూడదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబును ప్రజలకు దూరం చేయాలని జగన్ ప్రయత్నిస్తున్నాడని, ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబును అడ్డుకోలేరన్నారు. 300 యూనిట్ల కంటే ఎక్కువగా విద్యుత్ వినియోగించారనే కారణంగా ఆరుగురు వృద్ధులకు పింఛన్లు తొలగించారని, ఇలా అనేక మంది అర్హులైన వారికి పింఛన్లు జగన్ ప్రభుత్వం తొలగించలేదన్నారు.

ఆందోళన

### సంక్షేమాన్ని దూరం చేస్తున్నారు

కరెంట్ యూనిట్ రేట్లు పెంచడమే కాకుండా, 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించిన వారికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను తొలగిస్తున్నారని గద్దె రామ్మోహన్ ప్రభుత్వంపై మండిపడ్డారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ఆరో డివిజన్‌లో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గం కీర్తిరాయునిగూడెంలో పర్యటించి స్థానికులకు కరపత్రాలు అందిస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు

మండిపాటు

### రైతుల ధాన్యం డబ్బును కూడా దోచేస్తున్నారు

రైతులు కష్టపడి పండించిన ధాన్యం బస్తాల్లో వచ్చే డబ్బును కూడా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మంత్రి జోగి రమేశ్ దోచేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ఆయన మైలవరం నియోజకవర్గంలోని కీర్తిరాయునిగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ వైసిపి అవినీతిని బయటపెట్టేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు కుప్పం వెళ్తుంటే, జీవో నెంబరు 1తో అడ్డుకోవాలని చూశారన్నారు. చంద్రబాబు నిర్వహించిన నందిగామ, జగ్గయ్యపేట, పొన్నూరు, ఎమ్మిగనూరు, బొబ్బిలి, చింతలపూడి సభల్లో ఎటువంటి ప్రమాదాలు జరగలేదని, కందుకూరులో మాత్రం కావాలనే కుట్ర పన్నారని, ఎనిమిది మందిని పొట్టన పెట్టుకున్నారన్నారు. రెండో తేదీన జీవో నెంబరు 1ను జారీ చేసి, ఒకటో తేదీ నుంచి అమలు చేస్తామని చెప్పడం రివర్స్ పాలనకు నిదర్శనమన్నారు. టీడీపీ నాయకులంటేనే దాడులకు దిగుతున్నారని, టీడీపీకి చెందిన పేదలకు పెన్షన్లు ఇవ్వట్లేదని, బెల్టుషాపులు లేని గ్రామాల్లో లెక్కలేనన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వ మతిలేని పాలనను తెలియజేస్తుందన్నారు.

# దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోంది. చంద్రబాబు ఇటువంటి చర్యలు చేపడితే జగన్ పాదయాత్ర చేసేవారా? బాబు జనాదరణ చేసి జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది.
– గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి

పాలన అధ్వానం

తెలుసుకోండి

## దళితుల ఓట్లు దండుకొని వారినే మోసగించారు

ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం బచ్చలకురుపాడు ఎస్సీ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో దళితుల ఓట్లు దండుకొని, ఎస్సీ లోన్లు, దళితుల విదేశీ విద్య మొదలగు పథకాలు ఎత్తివేసి, దళితులను మోసం చేసిందని టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ పాంప్లెట్లను పంపిణీ చేశారు.

డిమాండ్

## తక్షణమే జీఓ నెం.1ను రద్దు చేయాలి

కొవ్వూరు నియజకవర్గం టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆదేశాల మేరకు కొడవలూరు మండలం టిడిపి అధ్యక్షుడు అమరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు నిరసన చేపట్టారు. వల్ల చట్టం తేవడం రాజ్యాంగాన్ని అవమానపరచడమే అని వారు వ్యాఖ్యానించారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని టిడిపి పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు.

విజ్ఞప్తి

## తక్షణమే జీఓను ఉపసంహరించు కోవాలి

కోవూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం టిడిపి నేతలు నిరసన చేశారు. జీవో నెంబర్–1కి వ్యతిరేకంగా నిరసన చేశారు. తక్షణమే జీవోను ఉపసంహరించు కోవాలని టిడిపి పార్టీ తరవున వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఐంత మల్లారెడ్డి, టిడిపినేతలు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



LISTEN

సూళ్లురుపేట ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యంను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంటి వద్దనే నిరసన వ్యక్తం చేస్తున్న సుబ్రహ్మణ్యం, ఇతర టీడీపీ నాయకులు

# ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్న వైసిపి సర్కార్

మంచిదికాదు

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడి కుప్పం పర్యటన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరు, జీవో నెంబర్ 1 రద్దు పరచాలని నిరసన తెలియజేసేందుకు టిడిపి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నెలవల సుబ్రహ్మణ్యంకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి నిరసనకు వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. దీంతో ఆయన గురువారం రాత్రి నాయుడుపేట పట్టణంలోని తన నివాసంలో పలువురు నాయకులతో కలిసి కింద కూర్చుని పోలీసుల దౌర్జన్యం నశించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాలపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వస్తోందని, ప్రతిపక్షాలు వెళ్లి ప్రజలకు బలంగా చెబుతున్నారు అన్న అక్కసుతో ప్రతిపక్షాల్ని ప్రశ్నించకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగమే ఈ జీవో నెంబర్ ఒకటి అన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. చంద్రబాబు ఈ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ఏ ప్రదేశానికి వెళ్లినా, ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని జగన్ పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలపై, పత్రికా విలేకరులపై, మీడియా సోదరులపై దాడులు చేయిస్తూ ఆనందం పొందుతున్నారన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇదేం న్యాయం?

## కాలం చెల్లిన జీఓకు రెక్కలు?

కాలం చెల్లిన జీఓకు ప్రస్తుత ప్రభుత్వం కోరలు తొడిగిందని నెలవల విమర్శించారు. ఈ జీఓను తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో నిరసనలు తెలుపుతూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు.



LISTEN

వెంకటగిరి టౌన్‌లో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 135 రోజుల నుంచి ఎన్‌టిఆర్ అన్న క్యాంటీన్ నిర్విరామంగా సాగుతోంది. అన్నార్తుల తమ ఆకలిని తీర్చుకుంటున్నారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రభుత్వం చూస్తోంది: అజీజ్

జీవో నెంబర్–1 ని తక్షణమే రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నెల్లూరు వీఆర్సీ సెంటర్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పాశవిక జీవోలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం బ్రిటీష్ రాచరికాన్ని తలపిస్తుందని విమర్శించారు. సీఎం జగన్ అనుసరిస్తున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమన్నారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో పేదల ఇళ్లు ఓ జగన్మాయ. లక్షలాది మందికి ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటోంది. కానీ, 90 శాతం ఇళ్ల పనులు పునాదులు కూడా దాటలేదు.

– పరిటాల సునీత, మాజీ మంత్రి

సంక్షిప్తం

నిరసన

## పెనుకొండలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' జరిగింది. టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో టీడీపీ పెనుకొండ ఇన్‌చార్జి పార్థసారథి ఆదేశాల మేరకు నాయకులు గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలన్నారు.

వితరణ

## 86 రోజులుగా నిరాటంకంగా అన్న క్యాంటీన్

చిత్తూరు నగరంలోని అన్న క్యాంటీన్ నిరాటంకంగా సాగుతోంది. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అన్న ప్రసాద కార్యక్రమాన్ని స్థానికులు, పేదలు ఉపయోగించుకుంటున్నారు. 86 రోజులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. 86వ రోజైన శుక్రవారం దాత పి.రాజేందర్ పేదలకు అన్నదానం చేశారు. రుచిగా, శుచిగా ఉన్న ఆహారం కోసం రోజూ పేదలు క్యూ కడుతున్నారు.

ఆవేదన

## ధరలు అమాంతం పెంచేసి సామాన్యుల నడ్డి విరిచారు

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు టౌన్‌లోని నాగిరెడ్డిపల్లి రైల్వేగేటు వద్ద నుంచి బస్టాండ్ కూడలి మీదుగా సుమో స్టాండ్ వరకు సాగింది. టీడీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, పింఛన్లలో కోత విధిస్తున్నారని మండిపడ్డారు.




LISTEN

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణంలోని 9వ వార్డులో పర్యటిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, టీఎస్ ముక్తియార్ తదితరులు

ఆవేదన

## పింఛన్లు, సంక్షేమ పథకాలను దూరం చేస్తున్నారు

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు రామచంద్రాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారితో గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను బడా నాయకులు కబ్జా చేసి భవనాలు నిర్మిస్తున్నా, రెవెన్యూ యంత్రాంగం పైసలకు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా పట్టాలు ఇస్తోందన్నారు. టీడీపీ హయాంలో ఇచ్చిన పింఛన్లు కూడా నోటీసులు ఇచ్చి తీసివేయడం, గిరిజనులకు సంక్షేమ పథకాలు అందకుండా చేయడం చేస్తున్నారన్నారు.

# చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను అణచివేసేందుకే జీవో నెంబర్ 1

టీడీపీ మైదుకూరు ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మండిపాటు, జీవో ప్రతుల దహనం

చంద్రబాబు సభలకు పోటెత్తుతున్న ప్రజాదరణను అణచివేసేందుకు వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 1ను జారీ చేసిందని టీడీపీ మైదుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ప్రతిపక్షాలు సభలు, ర్యాలీలు నిర్వహించరాదంటూ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1కి వ్యతిరేకంగా మైదుకూరులో టీడీపీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించాయి. వైసిపి ప్రభుత్వానికి లబ్ధి చేకూర్చేలా చీకటి జీవోలు జారీ అవుతున్నాయన్నారు. తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించే స్వేచ్ఛ కూడా ఓ ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. అనుమతి పేరుతో చంద్రబాబును పోలీసులు అడ్డుకోవడం, ప్రశ్నించిన టీడీపీ శ్రేణులపై లాఠీచార్జి చేయడం వైసిపి దుర్మార్గ పాలనకు పరాకాష్ట అన్నారు. రోడ్ షోకు పెద్ద ఎత్తున తరలివస్తున్న టీడీపీ శ్రేణులను బారికేడ్లు, అక్రమ అరెస్టులతో, లాఠీచార్జితో పోలీసులు అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం నిరసనలు, సభలను, ర్యాలీలను, పాదయాత్రలను అడ్డుకునే ప్రయత్నాలు ఏనాడూ చేయలేదన్నారు. అలా చేసి ఉంటే, జగన్ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసేవారా అని ప్రశ్నించారు.

ఆగ్రహం

## 'యువగళం'ను అడ్డుకునేందుకే

యువనేత నారా లోకేశ్ త్వరలో చేపట్టే 'యువగళం' పాద యాత్రకు అడ్డంకులు సృష్టించడం కోసమే ఈ జీవోను చీకట్లో ప్రవేశ పెడుతున్నారని మండిపడ్డారు. అనంతరం నాయకులు జీవో ప్రతులను దహనం చేశారు.



LISTEN

జీవో నెంబరు 1ను వ్యతిరేకిస్తూ తిరుపతిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేస్తున్న టీడీపీ శ్రేణులు

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> ఎన్నుకున్న ప్రజలంటే భయం. ప్రశ్నించే ప్రతిపక్షం అంటే వణుకు. సైకో పాలన పోవాలని ఉద్యమిస్తున్న టిడిపికి ప్రజా మద్దతు వెల్లువెత్తుతోంది. చంద్రబాబు సభలు జనసంద్రాన్ని తలపిస్తున్నాయి.
>
> – నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

తాడిగడప మున్సిపాలిటీ, కానూరు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టిడిపి నాయకులు

ధర్నా

## ఇంటూరి అరెస్టు అప్రజాస్వామికం

కందుకూరు ప్రమాద ఘటనకు బాధ్యుడిని చేస్తూ ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావును పోలీసులు అరెస్టు చేయడాన్ని పర్చూరు టిడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఇది అక్రమ అరెస్ట్ అని ఆయనకు బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు వల్లే స్పష్టమవుతుందని, దీన్నిబట్టే పోలీసుల నైజాన్ని అర్థం చేసుకోవచ్చునని ఆయన అన్నారు.



నిరసన

## ప్రజా సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం

భీమునిపట్నం జోనల్ ఆఫీస్ పరిధి తగరపువలస దరి సంగివలస వద్ద ఉన్న కొండప్ప చెరువుకు ఆనుకొని ఉన్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డుపై నెలల తరబడి రోడ్లపై నిలిచివున్న మురుగునీరు తరలించాలని టిడిపి విశాఖ పార్లమెంటరీ సెక్రటరీ పీట్ల సురేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. రోడ్డుపై నిలిచి ఉన్న మురుగునీటిలోనే రోజూ వేలాదిమంది ప్రయాణం చేయవలసి వస్తుంది. తద్వారా రోగాల బారిన పడుతున్నారని పరిష్కరించాలని జీవీఎంసీ అధికారులకు పలుమార్లు విన్నవించినా అధికారులు చర్యలు చేపట్టడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారు. స్థానికులు, స్థానిక నేతలు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టినా కూడా సమస్య పరిష్కారం కావట్లేదని అన్నారు. దోమలు పెరుగుదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.

కానరాని అభివృద్ధి

## ప్రజల జీవితాన్ని చిన్నాభిన్నం చేసిన వైసిపి

పెరిగిన నిత్యావసర ధరలు

యువత భవిష్యత్తును నాశనం చేసిన జగన్: బోండా ఉమా

మూడు సంవత్సరాల ఎనిమిది మాసాల కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల జీవిత విధానాన్ని చిన్నాభిన్నం చేసిందని మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడ నగరంలోని బావాజీ పేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులను ప్రజలకు వివరించారు. వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జగన్ ఆస్తులు పెరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, డ్రైనేజీ పన్ను, వాటర్ పన్ను విపరీతంగా పెంచినటువంటి ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేసేటటువంటి విధంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్ళిపోతుంటే, కల్లుండి కబోదిలాగా చూస్తున్నారే తప్ప నూతన పరిశ్రమలు పెట్టి యువతకు నిరుద్యోగులకు భవిష్యత్తు కల్పించలేనటువంటి చేతకాని ప్రభుత్వమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించినటువంటి రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కే విధంగా 2023 జనవరి 2 న జీవో నెంబర్ ఒకటిని తీసుకొచ్చారన్నారు. ప్రతిపక్షాలకి ఒక రూలు అధికారపక్షాలకు ఒక రూలు లాగా వ్యవహరిస్తున్న ఈ తీరును పోలీసులు కూడా వారికి వత్తాసు పలకకుండా వాస్తవ పరిస్థితులు గమనించాలన్నారు. లేకుంటే రాబోయేటువంటి రోజుల్లో వీరందరినీ కూడా న్యాయస్థానంలో దోషులుగా నిల్చోబెడతామని హెచ్చరించారు. సభలు, రోడ్‌షోలకు పర్మిషన్ లేదని జీవో తీసుకొచ్చిన సిఎంగారే రాజమండ్రి ఎలా రోడ్‌షో నిర్వహించారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కచ్చితంగా ఈ భావాజీపేటలో ఉన్నటువంటి ప్రజా సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ర్యాలీ

## నయా నియంత సిఎం జగన్

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగిస్తున్న నయా నియంత జగన్ మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ నేత, మాజీ హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహమ్మద్ హుస్సేన్ ఆరోపించారు. శుక్రవారం ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ, బ్రిటీష్ పాలకుల వద్ద పని చేసి జగన్ కుటుంబానికి అవే బుద్దులు వచ్చాయని ఆరోపించారు. అందుకే అర్థరాత్రుల్లో చీకటి జీవోలు ఇచ్చి ప్రజా స్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాల రాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చీకటి జీవోను రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

చీకటి జీవోను రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. జగన్ ఒక నియంతలా పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల వారికీ అన్యాయమే జరుగుతుందన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరపత్రాలు పంచిపెట్టి అసమర్థ పాలనను ప్రజలకు వివరించారు. పెద్దఎత్తున్న టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



LISTEN

కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి దేవినేని ఉమ, టిడిపి నాయకులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1893



జానకీదేవి జయంతి. జమ్నాలాల్ బజాజ్‌ను వివాహం చేసుకున్న ఆమె దళితుల జీవితాల మెరుగుదల,ఆలయ ప్రవేశం కోసం పోరాడారు.

వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

శనివారం, 7 జనవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



1983 ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒక వృద్ధురాలిని పరామర్శిస్తున్న టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు

## వైసీపీ సర్కారుకు హైకోర్టు చురకలు

సలహాదారుల నియామకంపై హైకోర్టు ఆగ్రహం, చేసిన తీవ్రమైన వ్యాఖ్యలు వైసీపీ సర్కారుకు చెంపపెట్టుగా భావించాలి. ఇలానే వదిలేస్తే పోలీసులకు, తాసిల్దారులకూ సలహాదారులను నియమిస్తారేమోనన్న కోర్టు వ్యాఖ్యలు ప్రభుత్వానికి సిగ్గుచేటుగా చెప్పుకోవాలి. వివిధ శాఖలకు సలహాదారుల నియామకంలోని రాజ్యాంగ బద్ధతను తేలుస్తామని హైకోర్టు చేసిన హెచ్చరిక ప్రభుత్వానికి గట్టి చురకగానే పేర్కొనాలి. మంత్రులకు సలహాదారులను నియమించడానికి, ప్రభుత్వ శాఖలకు సలహాదారుల నియామకాన్ని ఒకేలా చూడలేమని అనడం గమనించదగ్గ విషయం. జగన్ ప్రభుత్వం ఇష్టమొచ్చిన రీతిలో సలహాదారులను నియమిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మాట నూటికి నూరుపాళ్ళు వాస్తవం. వివిధ శాఖలకు నేతృత్వం వహించే సీనియర్ ఐఏఎస్‌ల కంటే బయటి నుంచి తీసుకొచ్చిన సలహాదారులు మెరుగైన సలహాలు ఇస్తారని భావిస్తున్నారా ? అన్న కోర్టు ప్రశ్నకు ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. ఒకరకంగా చెప్పాలంటే శాఖలకు సలహాదారులను నియమించడమంటే పాలనలో అనుభవం ఉన్న ఐఏఎస్ లను అవమానించడమేనన్న అంశంలో సందేహం లేదు. విచారణ సందర్భంగా హైకోర్టు లేవనెత్తిన సందేహాలు నివృత్తి కావలసి ఉంది. సలహాదారుల పదవి రాజ్యాంగబద్ధమైనదా, వారిని నియమించేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏమిటి, దానికి నిర్దిష్ట విధానం ఉందా, అని హైకోర్టు కురిపించిన ప్రశ్నలకు కూడా ప్రభుత్వం దగ్గర సమాధానాలు లేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం.

## పెన్షన్లు రాక సీనియర్ల ఇక్కట్లు

ఆరవ తేదీ వచ్చేసింది. రిటైర్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు పెన్షన్లు పడలేదు. ఈ కారణంగా రిటైరైన ఉద్యోగులు ఇక్కట్లు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి బాగానే ఉంది. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు సకాలంలో ఎందుకు ఇవ్వరన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఎవరికైనా నెల మొదటి వారంలో ఖర్చులు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ముఖ్యంగా రిటైరైన వాళ్లకు ఎన్నో ఆరోగ్య సమస్యలు, వాటి మందుల కోసం డబ్బులు, ఇలా చాలానే ఉంటాయి. ఇంతకుముందు ఉద్యోగాల వేతనాలు ఆలస్యమైనా పెన్షన్లు ముందుగానే వేసేవారు. ఒకటి రెండు నెలల నుంచి ఈ ఆనవాయితీ మారి పెన్షన్లు ఆలస్యం అవుతున్నాయి. ఈ విషయమై ఉద్యోగ సంఘాలు చేస్తున్న విన్నపాలు సర్కార్ చెవులకు ఎక్కడం లేదు.

## బాదుడే బాదుడు : మధ్యతరగతి జీవనం దుర్భరం




శ్రీనివాస ప్రసాద్

సామాన్యుని బడ్జెట్ రోజురోజుకూ కుంచించుకుపోతుంది. ధరాఘాతం మధ్యతరగతి జీవనాన్ని ఛిద్రం చేసింది. కరోనా మహమ్మారి కారణంగా దేశ ఆర్థికవ్యవస్థ కుదేలైపోయింది. ఆ ప్రభావం ఇప్పుడు అన్నిరంగాలపై పడి సగటు మానవుని జీవనయానాన్ని దుర్భరం చేస్తోంది. నిత్యవసరాలు, పెట్రోలు, డీజిలు, ధరలు ఇప్పటికే చుక్కలనంటాయి. తాజాగా వంటగ్యాస్ గుదిబండగా మారింది. విద్యుత్ షాక్ నుంచి ప్రజలెవ్వరూ తప్పించుకోలేని పరిస్థితి. ఒకవైపు కరోనా కారణంగా ఆర్థిక మాంద్యం ఏర్పడి రూపాయి విలువ గణనీయంగా తగ్గిపోయింది. ఉపాధిరంగం పడకేసింది. నిర్మాణరంగం కుదుపులకు గురవుతోంది. ఒకవైపు ఉపాధి కోల్పోయి బ్రతుకు బండి ఈడ్చుకొస్తున్న సగటు మానవుడు అడ్డూ అపూ లేకుండా పెరిగిపోతున్న ధరల ధాటికి విలవిలలాడిపోతున్నాడు. చివరకు అందరికీ అందుబాటులో వుండే వినోదం సైతం మధ్యతరగతికి అందని ద్రాక్షగా మారింది. సినిమా టిక్కెట్ ధరలు చుక్కలనంటాయి. వీటన్నింటికి తోడు ప్రభుత్వాలు విధించే రకరకాల పన్నులు సగటు బ్రతుకులను చిదిమేస్తున్నాయి. పన్నులు పెంపు, రోజువారీ బాదుడుతో సామాన్యుని మనుగడ ప్రశ్నార్థకం అవుతున్నది. ప్రధానంగా చమురు సంస్థలను నియంత్రించ గలిగిన పక్షంలో కొంతమేర ఉపశమనం కలిగే అవకాశం వుంటుంది. చమురు సంస్థల నిర్ణయాల కారణంగా పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. గత మూడున్నర సంవత్సరాలలో వంటగ్యాస్ ధర దాదాపు 70 శాతం పైగా పెరిగిందంటే పరిస్థితి ఏ విధంగా వుందో ఊహించుకోవచ్చు. కేవలం నాలుగునెలల కాలంలో గ్యాస్ ధర నాలుగుసార్లు పెరిగింది. గ్యాస్ సిలిండర్ పై ప్రస్తుతం 40.79 రూపాయల సబిడీ కొనసాగుతున్నది. గ్యాస్ పై త్వరలోనే పూర్తిగా రాయితీ ఎత్తివేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇక పెట్రోలు, డీజిల్ సంగతి చెప్పనక్కర్లేదు. ఈ పెరుగుదల రవాణారంగం పై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ప్రధానంగా వినియోగ దారులు అత్యధికంగా వినియోగించే సన్ ఫ్లవర్ ఆయిల్ ధర ఆకాశాన్ని తాకింది. కేంద్రప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా వంటనూనెల విషయంలో సామాన్యునికి కొంత ఉపశమనం కలుగుతోంది. కేంద్రప్రభుత్వం వంటనూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించింది. పాలు, పెరుగు వంటి వాటిపై జిఎస్టీ విధింపు వాటి ధరల పెరుగుదలకు దోహదపడింది. పాల ఉత్పత్తులతో పాటు, ఆహార పదార్థాలపై కొన్ని పన్ను మినహాయింపులు వున్నాయి.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఏ కొండూరులో కలుషిత భూగర్భ జలాల వల్ల కిడ్నీ వ్యాధి ప్రబలుతోంది. జలజీవన్ మిషన్ కింద కేంద్రం నీటి పైపులైన్ మంజూరు చేసింది. నిధుల కోసం కేంద్రానికి రాష్ట్రం నుంచి ప్రతిపాదన వెళ్లలేదు.
- కేసినేని నాని, విజయవాడ ఎంపి

## ఏమన్నారంటే



### జగన్ ఫ్రస్ట్రేషన్ పీక్స్‌కు చేరింది: అచ్చెన్నాయుడు

తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మద్దతు పెరగడంతో జగన్ ఫ్రస్టేషన్ పీక్స్‌కు చేరిందని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. అరాచక పాలన నుంచి ప్రజల దృష్టి మరల్చడం కోసమే ఈరోజు గీతం యూనివర్శిటీపై పడ్డారని ఆరోపించారు. కక్షలు కార్పణ్యాలు తప్ప జగన్ పాలనలో సాధించిందేంటి? రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే "గీతం వర్సిటీ"పై రాద్ధాంతం చేస్తున్నారన్నారు. విశాఖలో వేల కోట్ల విలువైన ప్రభుత్వ, ప్రైవేటు భూముల్ని కబ్జా చేసిన జగన్ ఇప్పుడు ప్రత్యర్థుల భూముల్ని కూడా స్వాహా చేసేందుకు ఏకంగా అధికారుల్ని వాడుకుంటున్నారని మండిపడ్డారు. జగన్ పతనం ప్రారంభమైందన్నారు.



### ఆంధ్రాను రావణ కాష్టం చేస్తున్న సిఎం: జవహర్

సిఎం జగన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత జవహర్ విమర్శించారు. సీఎం జగన్ మాట విని పోలీసులు అప్రకటిత యుద్ధం ప్రకటించారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు నడుం బిగుస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం పట్ల జగన్‌కు నమ్మకం లేదన్నారు. భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్‌ను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జీవో నెం.1 పేరుతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి జగన్ తూట్లు పొడుస్తూ చేస్తున్న అప్రజాస్వామిక, నియంతృత్వ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు.



### అప్పుల్లో రికార్డ్ సాధించిన ఘనుడు జగన్: మాణిక్యరావు

రాష్ట్ర అప్పుల్ని 10 లక్షల కోట్లకు చేర్చి.. అప్పుల్లో గిన్నిస్ రికార్డ్ సాధించిన ఘనుడు జగన్ అని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రానికి గానీ, ప్రజలకు గానీ ఒరిగింది ఏమీలేదన్నారు. అప్పుల భారం ప్రజలపై, ఆ సొమ్ముతో సకల భోగాలు అనుభవిస్తున్నది మాత్రం జగన్, ఆయన మంత్రులు, సలహాదారులే అని ధ్వజమెత్తారు. రెడ్లకు దోచిపెట్టడానికే జగన్ సలహాదారుల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. సలహాదారుల వ్యవస్థను హైకోర్టు తప్పుపట్టినా జగన్ లెక్కచేయడం లేదని మండిపడ్డారు. చంద్రబాబుకు వస్తున్న జనాధారణ అక్కసుతోనే జీవోనెం-01 తెచ్చారన్నారు.



### దర్యాప్తు సజావుగా ఎలా సాగుతుంది: వర్ల రామయ్య

మంత్రి కాకాణి గోవర్ధన్, ఎస్పీ ఇద్దరూ ఒకే జిల్లాలో ఉంటే దర్యాప్తు సజావుగా ఎలా సాగుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. ప్రస్తుతం మంత్రి కాకాని గోవర్ధన్ కేసు ఫైలు కోర్టు నుంచి దొంగిలించబడిన కేసు ప్రస్తుతం దర్యాప్తు నెల్లూరులో కొనసాగుతోంది. ముఖ్యమంత్రి గారూ! మంత్రి కాకాని కేసు ఫైలు కోర్టు నుంచి దొంగిలించబడిన కేసును సీబీఐ నెల్లూరులో దర్యాప్తు చేస్తున్నది. అసలు కారకుడైన మంత్రి అక్కడే వుండి, సూత్రధారి ఎస్పీ జిల్లాలోనే వుంటే దర్యాప్తు సజావుగా సాగుతోందా? మీకు చిత్తశుద్ధి వుంటే దర్యాప్తు పూర్తి అయ్యేంత వరకూ మంత్రిని, ఎస్పీని అక్కడ నుంచి తప్పించాలన్నారు.

## ఇదేం ఖర్మ



LISTEN

విజయవాడ, బావాజీపేటలో బోండా ఉమ 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. జగన్ దుర్మార్గాలను ప్రజలకు వివరించి, తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు.



LISTEN

జగన్ నియంత పాలనకు నిరసనగా పొన్నూరు పట్టణంలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న దూళిపాళ్ల నరేంద్ర, టిడిపి నాయకులు.

# రహదారులకు గ్రహణం

## ఆధ్వానంగా గిరిజనుల గ్రామాలు

ఆవేదన



అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు అనే గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం గిరిజనుల బతకుల వైపు కన్నెత్తి చూడటం లేదు. ఈ ప్రభుత్వం గిరిజనుల పాలిట శాపంగా మారింది. సరైన రోడ్లు లేవు. వాహనాలు అస్సలు రావు. అత్యవసరమైతే రాళ్లపైనే నడక. డోలీలే అంబులెన్స్‌లు. 10-20 కి.మీ. మోయాలి. ఆలోపే ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. చచ్చిపోతున్నా అధికారులకు పట్టదు. ప్రజాప్రతినిధులూ కన్నెత్తి చూడరు. ఓట్లు తప్ప హామీలేవీ గుర్తుండవు. రోడ్లు వేయించండి మహాప్రభో.. అని మొత్తుకుంటున్నా కనికరించరు. చచ్చిపోతున్నాం సార్.. అంటున్నా ఉలకరు.. పలకరు. వాళ్లు గిరిజనులే కదాని చిన్నచూపేమో! . ఎస్ కోట పరిధిలోని 6 కిలోమీటర్ల రహదారి నిర్మిస్తున్నామంటూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చెబుతోంది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఈ మూడున్నరేళ్లలో సకాలంలో ఆస్పత్రికి చేరలేక కనీసం పది మంది మృతి చెందారు. కొన్నిచోట్ల గిరిజనులు రోడ్లు చదును చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదిలి రోడ్లు వేయాలని గిరిపుత్రులు కోరుకుంటున్నారు.



# వ్యవసాయం



పసుపు పంట కోసం ఎంచుకున్న భూమిని లోతుగా దున్నుకోవాలి. ఇలా దున్నుకోవడం వల్ల నేల వదులుగా మారి పసుపుగడ్డ ఉరడానికి అనువుగా ఉంటుంది. అలాగే కలుపు విత్తనం చాలా వరకు నాశనం అవుతుంది.



https://www.telugudesam.org/

# పసుపు పంటలో తెగుళ్లు తీవ్రంగా నష్టపోతున్న రైతులు

పసుపు పంటల్లో తెగుళ్లు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. కష్టపడి అప్పు చేసిమరీ సాగు చేస్తుంటే తెగుళ్ల ప్రభావంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పసుపు పంటను ప్రధానంగా ఆశించేవి దుంప తెగులు, మర్రా తెగులు. ఇవి పంటను తీవ్రంగా నాశనం చేస్తున్నాయి. ఎకరం పొలం పసుపు సాగు చేయడానికి 1.25 లక్షల ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. అయితే తెగుళ్లతో 25 శాతమే దిగుబడి వస్తుందని, ఒకేసారి రెండు రకాల తెగుళ్లు పంటను పీల్చి పిప్పి చేస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. దుంపకుళ్లు కారణంగా పసుపు మొక్క కింది భాగాన కొమ్ము పిలకలు ముదిగిపోతాయని, 60 శాతం పంటకు దుంపకుళ్లు సోతుందని రైతులు తెలిపారు. దిగుబడి తక్కువగా వస్తుండడంతో ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించి, ఆదుకోవాలని కోరుకుంటున్నారు.





హెల్ప్‌డెస్క్

## సకాలంలో చర్యలు తీసుకుంటే తెగుళ్లను నివారించవచ్చు

సస్యరక్షణ చర్యల్లో భాగంగా రైతులు సకాలంలో చర్యలు తీసుకుంటే దుంపకుళ్లు, మర్రాకు తెగుళ్లను నివారించవచ్చు. లీటర్ నీటికి ఒక గ్రాము మెటలాక్సిల్ ప్లస్ మాంకోజెట్ లేదా 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్‌ను కలిపి తెగులు సోకిన మొక్కలు, వాటి చుట్టూ ఉన్న మొక్కల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 10 కిలోల ఫారెట్ 10 గుళికలు, ఒక కిలో సైమాక్సోనిల్ ప్లస్ మాంకోజెట్ పొడి, తగినంత యూరియా కలిపి పంట మొత్తం చల్లాలి. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనల పాటిస్తూ అవసరమైన మందులను వినియోగించాలని వ్యవసాయ నిపుణులు తెలుపుతున్నారు.

కోళ్ల పెంపకం

## పెరటి కోళ్లను పొట్టనబెట్టుకునే 'ఫౌల్ టైఫాయిడ్'

పెరటి కోళ్లతోపాటు ఫారం కోళ్లలోనూ అధిక మరణాలు కలిగించే వ్యాధి 'ఫౌల్ టైఫాయిడ్'. సాల్మొనెల్లా గాలిసేరియం అనే బ్యాక్టీరియా ద్వారా ఇది వ్యాపిస్తుంది. వ్యాధి సోకి చనిపోయిన కోళ్లలో 3 నెలల వరకు బ్యాక్టీరియా జీవించే ఉంటుంది. నీళ్లు, దాణా, పాత్రలు కలుషితమైతే ఈ వ్యాధి ప్రబలుతుంది. వ్యాధికి గురైన కోళ్లలో రక్తహీనత వచ్చి, బక్క చిక్కిపోతాయి. ఈకలు రాలిపోతాయి. వ్యాధికి గురైన కోళ్లు, చనిపోయిన పిల్లలు, ఈగల ద్వారా ఒకదాని నుంచి మరో దానికి వ్యాప్తి చెందుతుంది. వ్యాధికి గురైన కోళ్లకు యాంటీ బయాటిక్ సెన్సిటివిటీ పరీక్ష చేసి దానికి సరిపోయే యాంటీ బయాటిక్ ఔషధాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. 'పుల్లోరం' వ్యాధికి ఉపయోగించే ఔషధాలను కూడా ఉపయోగించవచ్చు.



పంట ధరలు

| | |
|---|---|
| ఉల్లిపాయలు................40 | బంగాళాదుంప..............55 |
| టమోటా...................... 51 | క్యాబేజీ.......................72 |
| పచ్చిమిరపకాయలు.........57 | అల్లం..........................77 |
| బీట్‌రూట్..................... 70 | వంకాయలు...................45 |
| క్యారెట్..................... 100 | క్యాబేజీ.......................72 |
| | వెల్లుల్లి........................70 |

## మేడపై మల్లెపూల సాగుతో వేలల్లో సంపాదిస్తున్న మహిళ

చాలా మంది మిద్దె తోటల పెంపకం (టెర్రస్ గార్డెనింగ్)లో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. మంగళూరుకు చెందిన న్యాయవాది కిరణా దేవాదిగ తన ఇంటి టెర్రస్‌పై కుండీల్లో సువాసనలు వెదజల్లే మల్లె పూలమొక్కలు పెంచుతూ లక్షల ఆదాయాన్ని పొందడమే కాకుండా, నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. కిరాణా మాట్లాడుతు వ్యవసాయం చేయాలనే కోరిక చిన్నప్పట్నుంచి ఉండేదని, ఆన్‌లైన్లో మల్లె సాగు విధానం తెలుసుకున్నానని తెలిపింది. నర్సరీ నుంచి తెచ్చుకున్న మల్లె మొక్కలు నాటేందుకు మూడు రోజుల సమయం పట్టిందని, మొక్కలు నాటి మూడు నెలల తర్వాత నుంచి పూలు పూయడం మొదలు పెట్టాయని అన్నారు. ఈ మొత్తం పనికి దాదాపు 12 వేల రూపాయలు ఖర్చు అయ్యింది. ఇప్పటివరకు పూలు అమ్మడం ద్వారా 85,000 రూపాయలు సంపాదించినట్లుగా తెలియజేసింది.



చైతన్యరథం
https://www.telugudesam.org/

కాంగ్రెస్ కపట నాటకాలను ప్రజలు బాగా అర్థం చేసుకున్నారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి ఆధారంగా ప్రజల్లోకి వెళతాం.
-జేపీ నడ్డా, బిజెపి జాతీయ అధ్యక్షుడు





# ఉగ్రదాడులతో అప్రమత్తం రాజౌరీలో సీఆర్‌పీఎఫ్ మోహరింపు

భారత-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.గత కొద్ది రోజులుగా ఉగ్రవాదుల సంచారం కనిపిస్తున్న నేపథ్యంలో వారి కార్యకలాపాలను అరికట్టేందుకు నివారణ చర్యలకు కేంద్రం పచ్చజెండా ఊపింది. రాజౌరీ, పూంచ్‌ల్లో రెండువేల మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) సిబ్బందిని మోహరించినట్లు పరిపాలన ప్రకటించింది. గ్రామ రక్షణ కమిటీలు (వీడీసీలు) ప్రస్తుతం వారు ఉపయోగిస్తున్న పాయింట్ 303 రైఫిల్స్‌కు బదులుగా ఎస్‌ఎల్ఆర్ లేదా ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్స్‌తో అమర్చి ఉంటాయి. కశ్మీర్ ప్రస్తుతం టెర్రర్ హాట్‌స్పాట్ కాదని, పర్యాటక హాట్‌స్పాట్ కేంద్రంగా మారిందని కేంద్రం చెబుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని 23 ఏళ్ల యువకుడు ధంగ్రీ ఉగ్రదాడిలో మరణించాడు. మైనారిటీలు అధికంగా ఉండే సున్నితమైన గ్రామాల్లో సైన్యం, పారామిలటరీ బలగాలు, జమ్మూ కశ్మీర్ పోలీసుల పికెట్లు లేదా జాయింట్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు.ఇదిలావుండగా జనవరి 1వ రాజౌరిలోని డాంగ్రీ గ్రామంలో నలుగురు పౌరులను చంపి, ఆరుగురిని గాయపరిచిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు శోధిస్తున్నారు. ఉగ్రవాదులు అమర్చిన ఐఈడీ పేలి ఇద్దరు పిల్లలు మరణించారు. రాజౌరి జిల్లాలో జరిగిన జంట ఉగ్రదాడుల్లో ఇద్దరు చిన్నారులు సహా మైనారిటీ వర్గానికి చెందిన ఆరుగురు మరణించగా, మరో 11 మంది గాయపడిన నేపథ్యంలో భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. రాజౌరీ, పూంచ్ జిల్లాల్లో భద్రతను పటిష్టం చేస్తున్నారు.

గుర్తింపు

## 108 మంది ఆర్మీ మహిళలకు కల్నల్ ర్యాంక్

సైన్యంలోని 108 మంది మహిళా అధికారులకు కల్నల్ హోదా కల్పిస్తున్నారు. వివిధ ప్రదేశాల్లో కల్పించే ఈ ప్రక్రియ జనవరి 9న ప్రారంభమవుతుంది. భారత సైన్యంలో కమాండ్ స్థానాలకు మహిళా అధికారులు ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఇంజనీర్లు, మిలిటరీ ఇంటెలిజెన్స్, ఆర్మీ ఎయిర్ డిఫెన్స్, ఆర్డినెన్స్ రంగాల్లో ఈ హోదాలను కల్పిస్తున్నారు.



మెరుగైన

## పశ్చిమ బెంగాల్ మధ్యాహ్న భోజనంలో చికెన్

2023లో పంచాయతీ ఎన్నికలకు ముందు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జనవరి నుంచి నాలుగు నెలల పాటు ప్రస్తుతం అమలులో ఉన్న మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేయనుంది. ప్రస్తుతం ఉన్న బియ్యం, బంగాళాదుంపలు, గుడ్లతో పాటు మధ్యాహ్న భోజనంలో చికెన్, సీజనల్ పండ్లను అందించనున్నది.



ప్రమాదం

## ఆలయ గోపురాన్ని ఢీకొన్న విమానం

మధ్యప్రదేశ్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఆలయ గోపురంను ఢీకొన్న విమాన ప్రమాదంలో పైలట్ మృతి చెందాడు. రేవా జిల్లాలోని చోర్హాటా గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్ తీవ్రంగా గాయపడడంతో సంజయ్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విమానం పైలట్ శిక్షణ సంస్థకు చెందింది.

అప్రమత్తం

## ఉత్తరాది రాష్ట్రాలను వణికిస్తున్న చలి, పడిపోతున్న ఉష్ణోగ్రతలు



ఉత్తరాది రాష్ట్రాలను చలిగాలులు వణికిస్తున్నాయి. శుక్రవారం ఉదయం దేశ రాజధాని నగరమైన ఢిల్లీలో ఉష్ణోగ్రత 2 డిగ్రీలకు తగ్గింది. దక్షిణ ఢిల్లీలోని ఆయానగర్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఉష్ణోగ్రత 1.8 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గింది. సఫ్దర్ జంగ్ ప్రాంతంలో ఉష్ణోగ్రత 4.0డిగ్రీలకు తగ్గింది. చలిగాలుల తీవ్రతతో ఢిల్లీ జనం వణుకుతున్నారు. ఇళ్లు లేని వారి కోసం 197 నైట్ షెల్టర్లను ఢిల్లీ సర్కారు ప్రారంభించింది. చలిగాలుల నుంచి రక్షణ కోసం నైట్ షెల్టర్లలో ఆశ్రయం కల్పించి భోజనం పెడుతున్నామని ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు సభ్యుడు విపిన్ రాయ్ చెప్పారు. పంజాబ్, ఢిల్లీ, హర్యానా,ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అభివృద్ధి

## బెంగళూరు ఎయిర్‌పోర్టుకు రెండో స్థానం

సమయపాలనకు సంబంధించి ప్రపంచంలోనే బెంగళూరులోని కెంపేగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు రెండోస్థానం లభించింది.ఎయిర్‌వేస్ గణాంకాల విశ్లేషణా సంస్థ సిరియమ్ ఎయిర్‌పోర్టులు, ఎయిర్‌లైన్‌లకు సంబంధించి 2022 ఏడాదికి వివరాలను విడుదల చేసింది. బెంగళూరు ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. టోక్యోలోని హెనేడా విమానాశ్రయం ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉండగా, ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు ఏడవ స్థానంలో ఉంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆసుపత్రులు, నర్సరీలు, చర్చిలపై దాడులు చేయడానికి పుతిన్ సిద్ధంగా ఉన్నారు. కాస్త ఊపిరి పీల్చుకునే ప్రయత్నంలో భాగంగా ఈ బ్రేక్ ఇచ్చారని నేను భావిస్తున్నాను'

-జో బైడెన్, అమెరికా అధ్యక్షుడు



LISTEN




సైనిక పాలనకు నిరసనగా దేశవ్యాప్తంగా వ్యక్తమైన వ్యతిరేకతను సైన్యం అణచివేసింది.

# జుంటా నోట ఎన్నికల మాట!

## ఏడాది చివర్లో ప్రజాప్రభుత్వం

మయన్మార్‌లో పాలక జుంటా సైనిక నేతల నోట ఎన్నికల మాట వినిపిస్తోంది. మయన్మార్ పాలక మిలిటరీ నాయకుడు, సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లైంగ్ బుధవారం ఈ ఏడాది చివర్లో ఎన్నికల ప్రణాళికలను వివరించారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు ముగిసిన సందర్భంగా జరిగిన వార్షికోత్సవ వేడుకల ప్రసంగంలో జాతీయ ఐక్యత కోసం పిలుపునిచ్చారు. 'నిజమైన, క్రమశిక్షణ, అభివృద్ధి చెందుతున్న బహుళపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థ'కి మద్దతు ఇవ్వాలని ఇతర దేశాలు, అంతర్జాతీయ సంస్థలను, అలాగే మయన్మార్ ప్రజలను కోరారు. అంగ్ సాన్ సూకీ యొక్క ఎన్నికైన ప్రభుత్వం నుండి ఫిబ్రవరి 2021లో సైన్యం అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత సైనిక పాలనను అనుమతించడానికి అత్యవసర పరిస్థితిని విధించారు. సైన్యం స్వాధీనం ఐదు దశాబ్దాల సైనిక పాలన తర్వాత దాదాపు ఒక దశాబ్దం పాటు ప్రజాస్వామ్య ప్రభుత్వం నడిచింది. స్వతంత్ర ఎన్నికల పరిశీలకులు ఎటువంటి పెద్ద అవకతవకలను కనుగొననప్పటికీ, పోల్‌లో భారీ ఓటింగ్ మోసం జరిగాయంటూ సూకీ ప్రభుత్వంపై సైన్యం తిరుగుబాటు చేసింది. అత్యవసర పరిస్థితి కాలపరిమితి ముగిసిన తర్వాత, 2008 రాజ్యాంగానికి అనుగుణంగా పారదర్శక ఎన్నికలు నిర్వహిస్తామని జుంటా నాయకుడు ప్రకటించారు. ప్రజాస్వామ్య ప్రమాణాలకు అనుగుణంగా గెలిచిన పార్టీకి పాలనా బాధ్యతలు అప్పగించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. యుద్ధ విమానాలు, బాంబర్లు, హెలికాప్టర్లు పైకి ఎగిరిన సమయంలో పార్లమెంట్ వద్ద సైనిక విభాగాలు, సివిల్ ఉద్యోగులు కవాతు నిర్వహించారు. అధికారికంగా చట్టవిరుద్ధం కానప్పటికీ పాలక మాజీ పక్షమైన నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ విచ్ఛిన్నమైంది, దాని నాయకులు, అనేక మంది సభ్యులు జైలులో లేదా అజ్ఞాతంలో ఉన్నారు. అన్ని రకాల అసమ్మతిని జుంటా ప్రభుత్వం అణచివేయగలిగింది.

ఆందోళన

### పుతిన్ ఉద్వాసనకు రంగం సిద్ధం

వ్లాదిమిర్ పుతిన్ ఉద్వాసనకు రంగం సిద్ధమవుతోందని రష్యన్ యుద్ధ విశ్లేషకుడు, పుతిన్ మాజీ విధేయుడు ఇగోర్ స్ట్రెల్కోవ్ అభిప్రాయపడ్డారు. రాజకీయ పదవి కోసం పుతిన్ చుట్టూ ఉన్న సహచరుల మధ్య మంతనాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన అన్నారు.



పెంపు

### 800 మంది రష్యన్ సైనికుల హతం

800 మంది రష్యన్ సైనికులను హతమార్చామని ఉక్రెయిన్ ప్రకటించింది. ఉక్రెయిన్ మిలిటరీ తన రెగ్యులర్ మార్నింగ్ రౌండప్ పోరాటాన్ని తెలియజేస్తూ బఖ్ముట్ సెక్టార్లో దాడులకు రష్యన్ దళాలు దృష్టి సారించాయని, అవిడివ్కా, కుపియాన్స్క్ సెక్టార్లలో రష్యా దాడులు విజయవంతం కాలేదని ఉక్రెయిన్ మిలిటరీ తెలిపింది. కాగా, 36 గంటల కాల్పుల విరమణ పాటించాలని రష్యా సైన్యాన్ని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశించారు.

### పాక్‌లో 11 మంది ఉగ్రవాదులు హతం

వాయువ్య పాకిస్థాన్‌లో గురువారం సెర్చ్ ఆపరేషన్‌లో భద్రతా దళాలు ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు సహా 11 మంది ఉగ్రవాదులను హతమార్చాయని ఐఎస్‌పీఆర్ ఒక ప్రకటనలో తెలిపింది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో దక్షిణ వజీరిస్థాన్ ప్రధాన కార్యాలయం వానా జిల్లాలో నిర్వహించిన ఆపరేషన్‌లో మరణించిన వారిలో ముఖ్యమైన కమాండర్ హఫీజుల్లా తోరే అలియాస్ తోరే హఫీజ్ కూడా ఉన్నారని ఇంటర్-సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్స్ పాకిస్థాన్ తెలిపింది.

### ఎన్నికల సంఘం ఆదేశాలపై పాక్ సుప్రీం అభ్యంతరం

పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ అధ్యక్షుడిగా పదవీచ్యుతుడైన ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తొలగించకుండా ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను సుప్రీం నిలిపివేసింది. తోషాఖానా కేసులో తీర్పును అనుసరించి 70 ఏళ్ల ఖాన్‌ను తన పార్టీ ఛైర్మన్‌గా తొలగించే ప్రక్రియను గత నెలలో ఎన్నికల సంఘం ప్రారంభించింది. తప్పుడు ప్రకటనలు చేసినందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 63(1)(పీ) ప్రకారం బహిష్కరించిన ప్రధానమంత్రిని అనర్హుడిగా ప్రకటించింది.



ఓ అజ్ఞాత వినియోగదారు ట్విట్టర్ డేటాబేస్‌ను హ్యాక్‌చేసి 200 మిలియన్లకు పైగా వినియోగదారుల ప్రాథమిక సమాచారాన్ని లీక్ చేసినట్లు సమాచారం. ట్విట్టర్ వినియోగదారులకు సంబంధించిన ఇమెయిల్ చిరునామాలు, స్క్రీన్ పేర్లు వంటి వివరాలను హ్యాకర్లు ఆన్‌లైన్ హ్యాకింగ్ ఫోరమ్‌లో పోస్ట్ చేశారని భద్రతా పరిశోధకుడు వార్తా సంస్థ రాయిటర్స్ తెలిపింది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

'నాలోని అన్ని భయాలకు, బాధలకు కళనే గొప్ప సాంత్వన. ఈ ప్రపంచంలో నేను ఒంటరినయ్యానని ఆవేదన చెందుతున్నప్పుడు తిరిగి నన్ను జీవన పథంలో నడిపించేది కళనే'

- సమంత, కథానాయిక





**26** శర్వానంద్ ఎంగేజ్‌మెంట్ జనవరి 26న జరుగనున్నట్లు ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది.



## రామ్ పోతినేనితో జతకట్టనున్న శ్రీలీల

ఇప్పటికే పలు చిత్రాల్లో నటించి కథానాయికగా మంచి పేరు తెచ్చుకున్న శ్రీలీల 'ధమాకా' విజయంతో మంచి జోరుమీదుంది. ఆమె తాజాగా హీరో రామ్, బోయపాటి శ్రీనివాస్ కలయికలో రూపొందుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రంలో కథానాయికగా నటించనుంది. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్‌లో కూడా శ్రీలీల గురువారం నుంచి పాల్గొంటుంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ చిత్రం షూటింగ్‌లో హీరో రామ్, శ్రీలీలకి సంబంధించిన కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: ఎస్.ఎస్.థమన్, ఎడిటర్: తమ్మిరాజు, సినిమాటొగ్రఫీ: సంతోష్ డిటాకే, సమర్పణ: పవన్‌కుమార్. ఇదిలా ఉండగా ప్రస్తుతం టాలావుడ్‌లో అవకాశాలలో శ్రీలీల ముందు వరుసలో ఉంది.



## ఇండస్ట్రీలో విషాదం: గుండెపోటుతో స్టార్ టెక్నీషియన్ మృతి

సినీ పరిశ్రమలో మరో విషాదం నెలకొంది. కేరళకు చెందిన ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్, ప్రొడక్షన్ డిజైనర్ సునీల్ బాబు(50) మరణించాడు. మూడు రోజులక్రితం కాలు వాపు రావడంతో ఎర్నాకులంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన సునీల్‌బాబుకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో గురువారం రాత్రి మరణించాడు. ఈయన మరణం పట్ల దక్షిణాది సినీ పరిశ్రమ సంతాపం ప్రకటిస్తుంది. ఆయనకు ఒక భార్య, కూతురు ఉన్నారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ సాబు సిరిల్ దగ్గర అసిస్టెంట్‌గా సునీల్‌బాబు సినిమా రంగంలోకి ప్రవేశించాడు. 2005లో విడుదలైన 'అనంతభద్రం' చిత్రానికి ఉత్తమ కళా దర్శకుడిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును గెలుచుకున్నాడు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి వన్డే మ్యాచ్ జనవరి 10న జరగనుంది.




## ఏ ఫార్మాట్ క్రికెట్ అయినా నో బాల్స్ వేయడం నేరమే

ఏ ఫార్మాట్ క్రికెట్ అయినా నో బాల్స్ వేయడం నేరమేనని టీమిండియా కెప్టెన్ పాండ్యా అభిప్రాయపడ్డాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత కెప్టెన్ పాండ్యా దీనిపై మాట్లాడుతూ ఒకరోజు మంచిగా ముగుస్తుందని, మరోరోజు చెడుగా ముస్తుందని, కానీ బేసిక్స్ నుంచి ఎవరూ తప్పుకోవద్దని, ఇలాంటి పరిస్థితుల్లో హర్షదీప్ బౌలింగ్ చేయడం కష్టమే అని, పవర్‌ప్లేలో ఇండియా సరిగా ఆడలేదన్నాడు. బౌలింగ్, బ్యాటింగ్‌లో భారత్ విఫలమైనట్లు పాండ్యా తెలిపాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా x శ్రీలంక
(సా.7.00 నుంచి)

# భారత్ కొంపముంచిన అర్ష్‌దీప్ హ్యాట్రిక్ నో బాల్స్‌తో ఓటమి

శ్రీలంకతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 16 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే టీమ్‌ఇండియా ఓడిపోవడంలో కీలకపాత్ర నో బాల్స్‌దే. అర్ష్‌దీప్ సింగ్ హ్యాట్రిక్ నోబాల్స్‌తో సహా ఐదు నోబాల్స్ వేసి దారుణంగా విఫలమయ్యాడు. అత్యంత చెత్త బౌలింగ్ గణాంకాలను నమోదుచేసి టీమిండియాను నిండా ముంచేశాడని క్రికెట్ అభిమానులు నెట్టింట కామెంట్లు, మీమ్స్‌తో విమర్శలు చేస్తున్నారు. శ్రీలంక అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు, భారత బౌలర్ల క్రమశిక్షణారాహిత్యం జట్టును దెబ్బతీసింది. ముఖ్యంగా గాయంతో మొదటి మ్యాచ్‌కి దూరమైన యువ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ రెండో మ్యాచ్‌లో పదే పదే నోబాల్స్ వేశాడు. ఏ మాత్రం పసలేని బౌలింగ్‌తో రెండు ఓవర్లలో ఏకంగా 5 నోబాల్స్ వేశాడు. అర్ష్‌దీప్ బౌలింగ్‌ను చూసి ఏం చేయాలో తెలియలేక కెప్టెన్ హార్దిక్ పాండ్యా గ్రౌండ్‌లోనే ముఖం దాచుకున్నాడు. పుణెలో శ్రీలంకతో జరిగిన రెండో టీ20లో కెప్టెన్‌గా పాండ్యా కఠినమైన పరీక్షను ఎదుర్కోవాల్సి వచ్చింది. కాగా అర్ష్‌దీప్ బౌలింగ్‌ను చూసి హార్దిక్ మళ్లీ చాలాసేపు ఓవర్ ఇవ్వలేదు. ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లోనే అతనిని మళ్లీ బౌలింగ్‌కు పిలిచాడు. డెత్ ఓవర్లలో బౌలింగ్ చేయడంలో నిష్ణాతుడని నిరూపించుకున్న అర్ష్‌దీప్ రెండో ఓవర్లోనూ అదే రిపీట్ చేశాడు. మళ్లీ నోబాల్స్ వేశాడు. కాగా ఈ మ్యాచ్‌లో కేవలం 2 ఓవర్లు వేసిన అర్ష్‌దీప్ ఏకంగా 37 పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా పలు చెత్త రికార్డులను అర్ష్‌దీప్ తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20 క్రికెట్ చరిత్రలో హ్యాట్రిక్ నోబాల్స్ వేసిన తొలి భారత బౌలర్‌గా నిలిచాడు. అదే విధంగా టీ20ల్లో ఒకే మ్యాచ్‌లో అత్యధిక నో బాల్స్ వేసిన తొలి టీమిండియా బౌలర్‌గా కూడా అర్ష్‌దీప్ చెత్త రికార్డు నెలకొల్పాడు. కాగా ఈ ఇన్నింగ్స్‌లో టీమ్‌ఇండియా మొత్తం 7 నో బాల్స్ వేసింది. దీని కారణంగానే లంక భారీస్కోరు చేసింది. ఇప్పటి వరకు టీ20 ఫార్మాట్‌లో ఎక్కువ నోబాల్స్ (14) వేసిన బౌలర్‌గా అర్ష్‌దీప్ అత్యంత చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకొన్నాడు.



చైతన్యరథం



జీవో నెం 1 ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. ఆ ఉత్తర్వులోని అంశాలకు విరుద్ధంగా అధికార పక్ష నేతలు సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయాలను పోలీసులు పట్టించుకోకపోవడం విదారకరం.
– బండారు సత్యానందారావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు

40 వసంతాల తెలుగుదేశం

# జగన్ పాలనలో ప్రజలకు కష్టాలు: బోండా ఉమ

జగన్ తను మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజల జీవనాన్ని ఛిన్నాభిన్నం చేశారని మాజీ ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమ విమర్శించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో నిర్వహించిన మాటా మంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ఇంటి, చెత్త, డ్రైనేజి, వాటర్ పన్నులను పెంచి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి పోతున్నాయి. కళ్ళు ఉండి కబోదిలాగా చూస్తున్నారే తప్ప ఆపే ప్రయత్నం చేయడం లేదన్నారు. జగన్ తాను తెచ్చిన చీకటి జీవోను తానే ఉల్లఘిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు చాలా పక్షపాత దోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. వీరందరిని కోర్టుల్లో నిలబెడతామని అన్నారు.





## గీతం 'వర్సీ'టిపై కొనసాగుతున్న వేధింపులు

విశాఖపట్నంలో ప్రతిష్టాత్మక గీతం యూనివర్శిటపై కక్ష కట్టిన ప్రభుత్వం తమ దమనకాండను కొనసాగిస్తుంది. శుక్రవారం ఉదయం నుంచే అధికారులు యూనివర్శిటీలోకి ప్రవేశించి ఆక్రమణల పేరిట కూల్చివేతలు చేపట్టారు. నిర్మాణాలను కూల్చివేసిన ఫెన్సింగ్ వేస్తున్నారు. అయితే భారీ భద్రత ఏర్పాటు చేసి అధికారులు చేసిన హంగామాతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గీతం యూనివర్శిటీలో ఉన్న మెడికల్ కాలేజ్‌లో వారు కూల్చివేతలు కొనసాగించారు. అయితే అధికారులు మీడియా సహా ఎవరినీ లోనికి అనుమతించకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా భారీగా పోలీసులు మోహరించారు.గతంలో ఓసారి ఇలాగే గీతం యూనివర్సిటిపై విరగబడి విధ్వంసం సృష్టించారు. గతంలో కూడా ఒకసారి ఇదేసాకు చూపి గీతం యూనివర్సిటీపై విరుచుకు పడి కూల్చివేతలకు పాల్పడ్డారు. కనీసం తమకు సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలకు పాల్పడ్డారని,తమ పట్ల ప్రభుత్వం కక్ష పూనిందని గీతం యాజమాన్యం ఆరోపిస్తోంది. కనీసం తమకు ముందస్తు సమాచారం లేదని, నోటీసులు కూడా ఇవ్వలేదని యాజమాన్యం తెలిపింది. విషయం తెలిసిన వెంటనే వెళ్ళి వివాదం కోర్టులో ఉన్న సంగతిని గుర్తు చేశామని చెప్పారు. నిజాలు ఏమిటో కోర్టులో తేలుతుందని గీతం యూనివర్సిటీ యాజమాన్యం పేర్కొంది.

## సంక్షిప్తం

### నోటిఫికేషన్

ఏపిలో జూనియర్ సివిల్ జడ్జి పోస్టులకు హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేసింది. 24 పోస్టుల భర్తీకి రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. మొత్తం 6పోస్టులను బదిలీల ద్వారా భర్తీ చేస్తారు.

### విచారణ

ఏపిలో టిడిపి, జనసేన ఓట్లు చీల్చేందుకే బిఆర్ఎస్ అడుగు పెడుతుందని మాజీ ఎంపీ హరిరామ జోగయ్య ఆరోపించారు. జగన్‌తో కేసిఆర్‌కు ఉన్న ఒప్పందం మేరకే జరుగుతందని అన్నారు.

### ఊరట

పేపర్ లీకేజి కేసుల్లో మాజీ మంత్రి నారాయణకు ఊరట లభించింది. బెయిల్ రద్దు చేయాలన్న హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు పంపింది.

### బెయిల్

కందుకూరు ఘటన సందర్భంగా అరెస్ట్ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి రాజేష్, ఇంటూరి నాగేశ్వరరావును పోలీసులు న్యాయమూర్తి ముందు హాజరుపరచారు. వీరిపై ఎస్టీ, ఎస్సీ కేసులు చెల్లవని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఇరువురు నేతలకు బెయిల్ మంజూరు చేశారు. టిడిపి నేతలను అరెస్ట్ చేయడాన్ని పలువురు తీవ్రంగా ఖండించారు.



LISTEN

జగ్గయ్యపేటలో శ్రీరామ్ తాతయ్య ఆధ్వర్యంలో 160 రోజులుగా అన్న క్యాంటీన్ నడుస్తుంది.వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజల ఆకలిని తీరుస్తున్నారు.

భయపడం

## అందరి లెక్కలు తేలుస్తాం: గొట్టిపాటి



కందుకూరి టిడిపి నేత ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్ అరెస్టలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి చెప్పారు. అరెస్టకు ముందు 41ఎ నోటీసులు ఇవ్వాలని కోర్టులు చెబుతున్న పోలీసులు ఖాతరు చేయడంలేదని ఆయన అన్నారు. ఎంతమంది టిడిపి నేతలను అరెస్ట్ చేసిన, కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తేలుస్తామన్నారు.

అక్రమం

## హైకోర్టులో కుప్పం టిడిపి నేతల బెయిల్ పిటీషన్

రైతులకు ఆటంకం కల్పించారంటూ పోలీసులు నమోదు చేసిన కేసుల్లో కుప్పం టిడిపి నేతలు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ నెల 9 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు ఉన్నందున వెకేషన్ బెంచ్ ఈ పిటిషన్లపై విచారణ జరుపుతుంది. తమపై కేసులు పెట్టడం అన్యాయమని టిడిపి నేతలన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# సరిలేరు నీకెవ్వరూ



**కుప్పంలో చంద్రబాబుకు జననీరాజనం :** రాష్ట్రంలో రాజకీయాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ప్రతీకార రాజకీయాలకు ప్రజలే ' చెక్ ' పెడుతున్నారు. కుప్పంలో గత మూడురోజులుగా చోటుచేసుకున్న పరిణామాలే అందుకు నిదర్శనం. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా రోడ్ షో లు, బహిరంగ సభలకు అనుమతి నిరాకరించిన నేపథ్యంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. చంద్రబాబును కలిసేందుకు వెళ్తున్న ప్రజానీకాన్ని నిలువరించేందుకు ఎక్కడికక్కడ బ్యారికేడ్ లను ఏర్పాటు చేశారు. వాటిని దాటుకుంటూ వెళ్లిన వాలిపై పోలీసులు యధేచ్చగా లాఠీలు ఝులిపించారు. మహిళలను ఇష్టానుసారం ఈడ్చిపడేశారు. పలువురికి రక్తందింది గాయాలయ్యాయి. ఈ పరిణామాల పట్ల ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న టీడిపి అధినేత చంద్రబాబు తీవ్రంగా కలత చెందారు. ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**రోడ్డుపైనే బైఠాయింపు :** తన ప్రచార వాహనాన్ని పోలీసులు సీజ్ చేసి తిరిగి ఇవ్వకపోవడంతో చంద్రబాబు గుడిపల్లిలో నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. తన ప్రచార వాహవానికి లైసెన్స్ వున్నదని, దానిని ఎందుకు సీజ్ చేశారు చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు రోడ్డుపై ధర్నా చేస్తున్నారని తెలిసి సంఘీభావం తెలిపేందుకు గుడిపల్లి కి పెద్దఎత్తున ప్రజానీకం తరలి రావడంతో వారిని నిలువరించేందుకు ఎక్కడికక్కడ బ్యారికేడ్ లు ఏర్పాటు చేసి పోలీసులను మోహరించారు. ధర్నా అనంతరం చంద్రబాబు వ్యాన్ పైకి ఎక్కి ప్రజల నుద్దేశించి ప్రసంగించారు.



**మహిళలపై కేసులు :** కుప్పం పరిణామాల నేపథ్యంలో పోలీసులు పలు కేసులు నమోదు చేశారు. వారిలో ఇరువురు మహిళలపై సెక్షన్ 307 క్రింద హత్యాయత్నం నమోదు చేయటం గమనార్హం. అయితే పోలీసులపై సైతం కొంతమంది బాధితులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నమోదు చేసుకోవడం లేదని పలువురు ఆరోపించారు. దీంతో వారంతా ప్రయివేటు కేసులు దాఖలు చేసేందుకు సమాయత్తం అవుతున్నారని సమాచారం.





















చైతన్యరథం

https://www.telugudesam.org/



# ఏం చేశారని వైసీపీకి ఓటేయ్యాలి?

## అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా చంద్రబాబు ప్రశ్న

### ప్రసంగం మధ్యలో విద్యుత్ సరఫరా నిలిపివేత - వ్యాపారులకు భరోసా

రాష్ట్రంలో అన్ని ధరలు పెరిగాయి. ప్రజల బ్రతుకు భారం అయింది. ప్రజలకు ఏంచేశారని వైసీపీకి ఓటేయ్యాలి? అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 40 సంవత్సరాలు వెనక్కు పోయింది అని చెప్పారు. కుప్పం నియోజకవర్గ పరిధిలోని సంగనపల్లిలో శుక్రవారం రాత్రి చంద్రబాబు ప్రసంగించారు. చంద్రబాబు ప్రసానిస్తుండగానే కరెంట్ పోయింది. దీంతో చీకట్లోనే చంద్రబాబు ప్రసంగం కొనసాగించారు. పోలీసులు నన్ను కుప్పం రానీయకుండా అడ్డుకున్నారు. అయినా వెళ్ళాను. నా వాహనం లేకుండా పోలీసులు సీజ్ చేశారు. బస్సు పైకెక్కి మాట్లాడాను. ఇప్పుడు కరెంట్ తీసేశారు. ఈ విధమైన చర్యలు తన సంకల్పాన్ని దెబ్బతీయలేవని చంద్రబాబు చెప్పారు. రాజ్యాంగం రాసింది జగన్ కాదు, బాబాసాహెబ్ అంబేడ్కర్ అని తెలుసుకోవాలి అని చంద్రబాబు తెలిపారు. అందుకే తాను అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా మాట్లాడుతున్నానన్నారు.

ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా పాడి పంట వుంది. టీడిపి హయాంలో తాను పాడిపరిశ్రమకు ఎంతో ప్రోత్సాహమిచ్చానని చంద్రబాబు చెప్పారు. వైసీపీ వచ్చాక కుప్పంలో ఒక్క పనైనా జరిగిందా అని అయన ప్రజలను ప్రశ్నించారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ జరుగలేదు, ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదు అని చెప్పారు. ప్రజల ఆస్తుల మీద అసహ్యం పుట్టించేలా ఆ బొమ్మలు ఎందుకు? అని ఆయనన్నారు. పోలీసుల మేడమీద కత్తిపెట్టి వారితో అక్రమాలు చేయిస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. అందుకే సైకో పాలన పోవాలి - సైకిల్ పాలన రావాలి అని చంద్రబాబు నినదించారు.




### ఇంటి నిర్మాణానికి అనుమతివ్వలేదు

తనను ఎంతో కాలం నుంచి అభిమానిస్తూ వస్తున్న కుప్పం ప్రజల మధ్య ఇల్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వలేదని చంద్రబాబు వెల్లడించారు. కుప్పం కోసం హంద్రీనీవా నీళ్ళు తెచ్చే ప్రయత్నం చేస్తే ఆ పనులనూ నిలిపివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు జీతాలు వస్తే చాలు అనే పరిస్థితికి వచ్చారని చెప్పారు. ఉద్యోగుల హక్కులను హరించివేశారన్నారు.









### అండగా వుంటా

కుప్పం నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారుల నుంచి వైసీపీ నేతలు 50 కోట్ల రూపాయలు డిమాండ్ చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఆ డబ్బు చెల్లించక పోతే ఫైన్ కట్టాలని అంటున్నారని చెప్పారు. వ్యాపారులు ఎవ్వరూ కమిషన్ ఇవ్వాల్సిన అవసరం లేదని, వారికి తాను అండగా వుంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. అవసరమైతే కోర్టుకు వెళ్లాలని సూచించారు. విశాఖ పట్టణాన్ని డ్రగ్స్ రాజధానిగా చేశారని చెప్పారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సంగనపల్లి ప్రాంతానికి పొరుగు రాష్ట్రంనుంచి మద్యం వస్తోందని ఆరోపించారు.